విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

తొవ్వ
స్వాగతం
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 317 | ఆదివారం 22-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## మంత్రిగా అడ్లూరి బాధ్యతల స్వీకరణ..

**హైదరాబాద్, జూన్ 21 :** ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ సచివాలయంలో శనివారం సర్వమత ప్రార్థనల అనంతరం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన దస్త్రాలపై తొలి సంతకం చేశారు. దివ్యాంగుల స్వయం ఉపాధి యూనిట్లకు రూ.5 కోట్లు మంజూరు చేశారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలకు రూ.3.55 కోట్ల రివాల్వింగ్ ఫండ్ విడుదలకు ఆమోదం తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి ఎస్సీ లబ్ధిదారుల సంఖ్య 210 నుంచి 500కి పెంచారు. గిరిజన విద్యా సంస్థల మరమ్మతులకు రూ.79.61 కోట్లు, గిరిజన మినీ గురుకులాల నిర్వహణకు రూ.17.18 కోట్లు, మేడారం జాతర మిగిలిన పనులకు రూ.44.5 కోట్లు మంజూరు చేశారు. జేఈఈ, నీట్‌లో ప్రతిభ కనబరిచిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలి కార్యక్రమంగా గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.

### కాంగ్రెస్ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా

# న్యాయం గెలిచింది

- పాడి కౌశిక్ రెడ్డి విడుదల పై హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి దయాకర్ రావు



తోవ్వ. ప్రతినిధి. జూన్ 21
కాంగ్రెస్ నేతలు అక్రమ కేసులు ఎన్ని పెట్టిన బి ఆర్ ఎస్ నేతలు బయపడరని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బెయిల్ మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ తీరు పై ఫైర్ అయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయం గెలిచింది అక్రమ కేసులు ఎన్ని పెట్టిన న్యాయపూరితంగానే పోరాడుతాం న్యాయం పట్ల న్యాయస్థానాల పట్ల మాకు గౌరవం ఉంధన్నారు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ఇలాంటి అక్రమ కేసులు పై దృష్టి పెట్టకుండా మంచి పరిపాలన ఇచ్చి ప్రజల బాధలు తీర్చే దిశగా పనిచేయాలని హితువు పలికారు. ముఖ్యమంత్రి అక్రమాలను, మంత్రుల అవినీతిని, కాంగ్రెస్ నేతల దుర్మార్గాలను అడుగడుగునా కేటీర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డి లు ప్రశ్నిస్తున్నారు కాబట్టే వారి పై కక్షకట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారు.ఎన్ని వందల తప్పుడు కేసులు పెట్టినా రేవంత్ నియంత పాలన పై, బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందన్నారు.

# వ్యవసాయానికే నా తొలి ప్రాధాన్యం

### సీఎం అయితే ప్రాధాన్యాలేమిటన్న ప్రశ్నలకు కేటీఆర్ స్పందన

### యూకేలో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం సదస్సుకు హాజరు

**హైదరాబాద్, జూన్ 21:** తెలంగాణలో తాను వ్యవసాయ రంగానికే మొదటి ప్రాధాన్యమిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగాల సృష్టి, రాష్ట్రంలో మరింత ఆర్థిక వృద్ధిని సాధించడం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం వంటి కార్యక్రమాలు చేపడతానని అన్నారు. శనివారం 'గవర్నింగ్ ఇన్నోవేషన్ – ఏ తెలంగాణ కేస్ స్టడీ ' అనే అంశంపై యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ సభికులతో ముచ్చటించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయితే.. మీ ప్రాధాన్యాలేమిటన్న ప్రశ్నకు ఆయన పై విధంగా స్పందించారు. మానవీయ కోణంలో అభివృద్ధి, విద్య, వైద్య, సంక్షేమ రంగాల్లో సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్నదే తన ఉద్దేశమని తెలిపారు.



### ఘనంగా అంతర్జాతీయ

# యోగా దినోత్సవం

### బాలయోగి స్టేడియంలో 5వేల మందితో ఘనంగా యోగా డే

### హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పలువురు మంత్రులు

### శరీరం, మనసు, ఆత్మను ఏకం చేసేది యోగా : మంత్రి దామోదర రాజనర్సింహ

### వరంగల్ ఎన్ఐటీలో త్వరలో యోగా సర్టిఫికెట్ కోర్సు

**హైదరాబాద్ జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం రాష్ట్రంలో శనివారం ఘనంగా జరిగింది. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చు అనే సందేశాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన యోగా డే కార్యక్ర మాల్లో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో 5వేల మందితో యోగా డే కార్యక్రమాన్ని ఆయుష్, ఆరోగ్య శాఖలు నిర్వహించాయి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, శాప్ చైర్మన్ శివేసన రెడ్డి తదితర ప్రముఖులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్ర మంలో మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ.. యోగా అనేది వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనసు, ఆత్మను ఏకం ఛ్లేస అద్భుతమైన సాధనమని అన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను భాగస్వామ్యం ఛ్లేసందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇక, ప్రపంచదేశాలకు యోగాను పరిచయం చేసిన భారత్.. యోగాకి అడ్డాని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. అలాగే, హైదరా బాద్‌లోని కేబీఆర్ పార్కులో జరిగిన యోగా డేలో రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. కూకట్‌పల్లి ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్‌లో స్వచ్ఛ భారత్ అబియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకల్లో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీజీపీ జితేందర్, అదనపు డీజీపీ మహేషభగవత్ తదితరులు యోగాసనాలు వేశారు. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్వహించిన యోగా డే వేడుకలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం రాష్ట్రంలో శనివారం ఘనంగా జరిగింది. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చు అనే సందేశాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన యోగా డే కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో 5వేల మందితో యోగా డే కార్యక్రమాన్ని ఆయుష్, ఆరోగ్య శాఖలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, శాప్ చైర్మన్ శివేసన రెడ్డి తదితర ప్రముఖులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ కలిసి యోగాసనాలు వేశారు.

# పేదలందరికీ ఇళ్లు కట్టించాకే ఓట్లడుగుతాం

### బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేనివి 10 నెలల్లో చేసి చూపాం

### రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించండి

### భూ సమస్యలపై 8.58 లక్షల దరఖాస్తులు: పొంగులేటి





**గుండాల/హైదరాబాద్, జూన్ 21:** రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించాకే తాము ఓట్లడుగుతామని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. శనివారం ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత జగ్గుతండా గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. తర్వాత గుండాలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో, హైదరాబాద్‌లోని సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగానూ ఆయన మాట్లాడారు. పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేనివి తమ ప్రభుత్వం పది నెలల్లో చేసి చూపిందన్నారు. రెండో విడత ఇళ్ల మంజూరును త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. పోడు రైతులను అటవీ అధికారులు ఇబ్బందులు పెడితే సహించబోమన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించాలని ప్రజలను కోరారు. దశాబ్దకాలంపాటు విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు చెప్పుకోవడానికి రెవెన్యూ సదస్సులు దోహదపడ్డాయని చెప్పారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని తెలిపారు. మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేలు, భద్రాది కొత్తగూడెంలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్లగొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 3.27 లక్షలు ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. సాదాబైనామా తప్ప మిగిలిన అన్ని సమస్యలకు సంబంధించి 60 శాతం దరఖాస్తులకు పరిష్కారం చూపినట్లు ఆయన చెప్పారు.

### అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు

# 20 శాతం పెంపు!

### 'జనగణన'తో పునర్విభజన చేసినా సమానంగా పెంచే యోచనలో కేంద్రం



**న్యూఢిల్లీ, జూన్ 21:** దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం.. ఈ విషయంలో జనాభా పెరుగుదలతో సంబంధం లేకుండా నిర్ణయం తీసుకునే యోచనలో ఉంది. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమానంగా 20 శాతం చొప్పున లోక్‌సభ స్థానాలను పెంచాలని భావిస్తోంది. జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా నియంత్రణ ను కట్టుదిట్టంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగు తుందనే ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 1971లో జనాభా లెక్కల సేకరణ జరిగినప్పుడు దేశ జనాభా 55 కోట్లు మాత్రమే ఉండేదని, ఇప్పుడు దాదాపు 145 కోట్లకు చేరుకున్నందున లోక్‌సభ సీట్లను పెంచక తప్పదని కేంద్రం భావిస్తోంది. అయితే నియోజకవర్గాల సంఖ్యను స్తంభింపజేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను తిరస్కరిస్తూనే.. దక్షిణాదికి ఇబ్బంది లేకుండా అన్ని రాష్ట్రాలకు సమానంగా నియోజక వర్గాల సంఖ్యను పెంచడం సముచితమైందన్న యోచనలో ఉంది. నిజానికి దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది జనాభా పెరిగిందని చెప్పేందుకు సాక్ష్యాధారాలేమీ లేవని, జనగణన తర్వాతే ఈ విషయంలో స్పష్టత వస్తుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. జూలై 21 నుంచి ఆగస్టు 11 వరకు జరిగే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లును ప్రవేశపెట్టేందుకు మోదీ సర్కారు రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే జనాభా లెక్కల సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసిన దృష్ట్యా నియోజకవ ర్గాల పునర్విభజన, మహిళలకు 33 శాతం కోటాపై ఈ సమావేశాల్లో స్పష్టతనివ్వాలని భావిస్తోంది. ఈ రెండు అంశాలను జమిలి ఎన్నికలకు ముడిపెడు తూ 2029లో దేశవ్యాప్తంగా లోక్‌సభకు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లులను వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతు న్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. జనగణనపై పార్లమెంటులో ప్రకటన చేసేటప్పుడే సామాజిక, ఆర్థిక వివరాలను కూడా తాము సేకరించను న్నట్లు కేంద్రం వెల్లడించే అవకాశాలున్నాయి. కాగా, వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మపై మహాభియోగ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది.

# స్కూల్ నూతన బిల్డింగ్ కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

**బిబిరామచంద్రనాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి వచ్చినందుకు, - బిబిబివిద్యార్థులకు నోటు బుక్కులు పాఠ్య పుస్తకాలు వితరణ,**

**బిబివిద్యార్థులకు తెలుగుతోపాటు ఇంగ్లీషు కూడా నేర్పాలి, -ఆలయ మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి,**



**తొవ్వ, ప్రతినిధి కురవి జూన్ 21,** పాఠశాల పరిసరాలు బాగుంటేనే విద్యార్థులకు చెప్పే చదువు ఆకలింపు చేసుకుంటారని నూతన బిల్డింగు కొరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ మాజీ చైర్మన్ బండి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప శాసనసభాపతి డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి రావడంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు పెన్నులు పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు కృష్ణకుమారి తో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఉప సభాపతిని కలిసేందుకు హైదరాబాదు వెళ్లాలనుకున్న, డిప్యూటీ స్పీకర్ లక్ష్మారెడ్డికి ఫోన్ చేసి నాకోసం ఇంత దూరం రావద్దు ఇక్కడికి వచ్చే ఖర్చు తోటి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయాలని అన్నారని ఆయన తెలిపారు. ఉప సభాపతి ఆదేశాలతో 9000 రూపాయల విలువగల నోటుబుక్కులు పెన్నులు పుస్తకాలు కంపాక్సులు విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. లక్ష్మారెడ్డి తో చరవాణిలో మాట్లాడుతూ నా దగ్గరకు వచ్చి నాకు శాలువా కప్పి మీరు వెళ్ళిపోతారు, ఖర్చు ఎంత వస్తుంది కారు కిరాయి బాట ఖర్చులు అన్ని కలిపి ఎనిమిది, తొమ్మిది వేలు దాకా వస్తుంది కాబట్టి మీరు ఆ డబ్బులు తోటి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను అడిగి విద్యార్థులకు ఏమి కావాలంటే అవి కొనివ్వండి అని ఆదేశించారని ఆయన తెలిపారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది పాత భవనంలో ఉండాలంటే భయం అవుతుందని ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురాగా మేము కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మాట్లాడి స్కూల్ నూతన బిల్డింగ్ కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ రాళ్లు లత. కవిత. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తవణం సుఖేందర్ రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు దొంగల జనార్దన్ రెడ్డి. జక్కుల నాగన్న. సీనియర్ నాయకులు వేమిశెట్టి ప్రసాద్. బజ్జూరి చైతన్య రెడ్డి. నల్లు మధుసూదన్ రెడ్డి. నూకల రామచంద్రు. కత్తి వీరన్న. బుడేగ రవీందర్. తవణం నాగిరెడ్డి. మద్దినాల కొమురెల్లి. లచ్చినారి. అప్పల మల్లయ్య. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**-బీజేపీ సీనియర్ నాయకులు వన్నం రామారావు.**



**బయ్యారం,తోవ్వ,జూన్ 21.** దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మండల బిజెపి సీనియర్ నాయకులు వన్నం రామారావు అన్నారు. శనివారం వికసిత్ భారత్ సంకల్ప లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సుపరిపాలనపై మాట్లాడుతు దేశంలో ఎలాంటి స్కాములు లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించి పేదల సంక్షేమానికి 11 ఏళ్లుగా సేవలందిస్తున్నారని ప్రజల్లోకితీసుకెళూ_న్నరన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండల స్థాయిలో పోటీ చేసే భాజపా అభ్యర్థులు గెలుపొందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గడపగడపకు వివరించాలని అన్నారు.

# యోగాతో మహిళలకు అనేక లాభాలు

**యోగ మాస్టర్ శ్రీలత**





**తొవ్వ, ప్రతినిధి. జూన్ 22** యోగాతో మహిళలకు అనేక లాభాలు చేకూరుతాయని శ్రీలత హెల్పింగ్ సొసైటీ చైర్మన్ యోగ మాస్టర్ శ్రీలత అన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని మహబూబాబాద్ లోని వైష్ణవి బ్యూటీ పార్లర్ లో శ్రీలత హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గృహిణులకు, మహిళలకి యువతులకు యోగా శిక్షణ అందించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ.. గృహిణులు, యువతులు రోజువారి పని ఒత్తిడిలో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని వారికి. యోగాతో ఆరోగ్యమే కాకుండా.. పని ఒత్తిడిని తట్టుకునే శక్తి లభిస్తుందని తెలిపారు. రోజు ఉదయాన్నే కొంత సమయం యోగాలోని సులభమైన ఆసనాలు వేయడం ద్వారా.. మహిళలకు ఎదురయ్యే అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు వయసు తో సంబంధం లేకుండా ఆరోగ్యాన్ని పెంపోందించుకునే అనేక యోగ ఆసనాలు చేయవచ్చాన్నారు ఈ కార్యక్రమంలో గృహిణులు యువతులు పాల్గొన్నారు

# నిత్యజీవితంలో యోగాను ఒక అలవాటుగా మార్చుకోవాలి

**ఎంఈఓ సారయ్య**



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 21:** నిత్యజీవితంలో యోగాను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎంఈఓ సారయ్య గారు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్లో ఎన్సిసి క్లస్టర్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ సారయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యజీవితంలో యోగాను ఒక అలవాటుగా మార్చుకోవాలని తద్వారా మనిషి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని తెలియజేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ జహంగీర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం శారీరక శ్రమ యోగ వంటి ఆసనాలను నిత్యం పాటించాలని తెలియజేశారు. అనంతరం యోగా గురువు ప్రసాద్ యోగ ఆసనాలను సూర్య నమస్కారాలను విద్యార్థిని విద్యార్థులకు బోధించి వాటి ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి థర్డ్ ఆఫీసర్లు వారికి ప్రశాంత్, రియాజుద్దీన్, కేర్ టేకర్ రాజీవ్, రాజు, అజయ్, వెంకటరత్నం, ఉపేందర్, వీరభద్రయ్య, రియాజ్, రాజేష్ లతో పాటు బాలాజీ టెక్నో స్కూల్, గీతాంజలి డిజి స్కూల్, శివాని పబ్లిక్ స్కూల్, డఫ్ఫోడిల్స్ హై స్కూల్, ఎం జె పి దంతాలపల్లి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెడెట్ లు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన కృష్ణ



**తొవ్వా, డోర్నకల్ ప్రతినిధి, జూన్ 21** మండలంలోని అబ్బయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు కురియాముల కృష్ణ శనివారం డోర్నకల్ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ డా. జాటోతు రామచంద్ర నాయక్ ను హైదరబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వము అమలు చేస్తున్న ఇందిరమ్మ డబుల్ బేడ్ రూమ్ ఇండ్ల పథకం పేదలకు ఎంతో ఉపయోగ కరంగా ఉందన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# అధికారంలో లేమని ఎవరు అధైర్యపడవద్దు

**-స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి - మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత గణేష్**



**బయ్యారం,తోవ్వ,జూన్ 21.** అధికారంలో లేమని అధైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు.నేటీ పరిస్థితిల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని ఏ ఒక్క కార్యకర్త కూడా అధైర్యపడవద్దని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,స్థానిక సర్పంచ్,ఎంపిటీసీ,జడ్పీటీసీ ల ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడే పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నుండి మొదలుకొని గ్రామ,మండల, నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు ధైర్యంగా ముందుకు సాగాలని, బయ్యారం మండలంలో సర్పంచ్, ఎంపిటీసీల స్థానాలను అధిక సంఖ్యలో గెలిపించే బాధ్యతను సవాలుగా తీసుకో వాలని ,ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడుకుం టామని ఆయన కార్య కర్తల్లో మనోధైర్యం కల్పించారు. త్వరలో జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బయ్యారం మండలంలోని అన్ని పంచాయతీ ల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కే ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు.ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవు తుందని ,రాబోయే ఖరీఫ్ సీజన్ నుండి రైతు భరోసా పూర్తిగా రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందని ,వృద్దులకు, వితంతువులకు 4 వేల పెన్షన్ ,దివ్యాంగులకు 6 వేల పెన్షన్,మహిళలకు ప్రతీ నెల ఖాతాలో 2500 జమ,పెళ్ళైన ఆడపిల్లకు తులం బంగారం,పేదలకు పది లక్షల రూపాయల ఆరోగ్య భీమా,తెలంగాణ ఉద్యమకారులకు 250గ జాల ఇంటి స్థలం,గౌరవ భృతి,రైతులకు,కౌలు రైతులకు 15వేల రూపాయలు,రేషన్ డీలర్లకు 5వేలగౌరవ వేతనం లాంటి ఎన్నో హామీలు హామీలకే పరిమితమయ్యా యని,నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగౌ తుందని అప్పటివరకు నాయకులు, కార్యకర్తలు సహనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# సైనిక్ స్కూల్లో ఘనంగా ఇంటర్నేషనల్ యోగడే

**ప్రిన్సిపాల్ గట్ల .సురేందర్**



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 21:** ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా విద్యార్థులకు యోగ యొక్క ఆవశ్యకతను వివిధ ఆసనాల ద్వారా వివరించడం జరిగింది అని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాపాడతాయని, కానీ యోగ శారీరక మరియు మానసిక పరిపక్వతను పెంపొందిస్తుంది అని తెలిపారు. మెడిటేషన్ లో మన మనసును కేవలం శ్వాస పైనే దృష్టి సారిస్తామని, ఈ సాధనలో విద్యార్థులు పరిపక్వత సాధిస్తే అప్పుడు వారి మనసును అనవసరపు అంశాల పైన మళ్ళించకుండా కేవలం వారు కోరుకున్న మరియు వారి అభివృద్ధికి దోహదపడే చదువు మరియు క్రీడలపైనే మాత్రమే కేంద్రీకరించే మానసిక శక్తి లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వెంకన్న, శ్రీనివాస్ ,అశోక్ , డిగ్రీ అధ్యాపకులు రాములు మరియు ఆర్మీ ఉపాధ్యాయులు రెహమాన్, మునీర్ లు పాల్గొని విద్యార్థులకు యోగ మరియు ఆసనాలపై అవగాహన కల్పించారని తెలిపారు.

# ‘యోగ’ సర్వరోగ నివారిణి

**ఘనంగా జిల్లా కోర్టులో యోగా దినోత్సవ వేడుకలు" - జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ.**

**పాల్గొన్న జడ్జీలు స్వాతి మురారి, కృష్ణతేజ్**



**తోవ్వ, ప్రతినిధి. జూన్ 21:** యోగ సర్వరోగ నివారిణి అని యోగా ద్వారా మానసిక శారీరక రుగ్మతలను రూపుమాపవచ్చు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ మన నిత్యజీవితంలో యోగాబ్యా సనాలు చక్కని ఆరోగ్యంతో పాటు మంచి శరీరాకృతిని ఇస్తాయని "యోగ సర్వరోగ నివారిణిగా" పనిచేస్తుందని తెలియజేశారు.ఈ వేడుకలలో యోగా గురువులు నారాయణ ప్రకాష్, ఉప్పుల శ్రీనివాస్ లు పాల్గొని న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి యోగాసనములు యోగ చేశారు ఈ సందర్భంగా వారు యోగా దినోత్సవం ప్రాముఖ్యతను, యోగాసనములు వేయడం వలన ఆరోగ్యానికి ఒనగూరుప్రయోజనములు, ఆహార నియమాలు పాటించవలసిన విధానము మొదలైన వాటి గురించి వివరంగా బోధించారుఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి స్వాతి, మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, జిల్లాకోర్టు ప్రభుత్వ న్యాయవాది తొర్ణాల నగేష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు కొండపల్లి కేశవరావు, కొంపెల్లి వెంకటయ్య,టీఎస్ సి పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి మోబిన్ అహ్మద్, మామిదాల సత్యనారాయణ, ప్రభాకర్, సుభాష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# లెర్నింగ్ ట్రీ స్కూల్‌లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



**తోవ్వ, మహబూబాబాద్, జూన్ 21** జిల్లా కేంద్రంలోని లెర్నింగ్ ట్రీ స్కూల్లో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ సాధన రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, యోగా ప్రాముఖ్యతపై విద్యార్థులకు తెలియజేశారు..విద్యార్థులతో పాటు టీచర్లు కూడా ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు ప్రదర్శించారు. ఆరోగ్యంగా జీవించేందుకు యోగా ఒక మార్గమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన సాధన రెడ్డి మాట్లాడుతూ"యోగా మన సంప్రదాయం. ఇది మన శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు శాంతిని అంది స్తుందని. ప్రతి ఒక్కరూ దీనిని తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలి," అని అన్నారు.ఈ యోగా దినోత్సవం విద్యార్థులకు ఆరోగ్యపరంగా కూడా, వ్యక్తిత్వ వికాస పరంగా కూడా గొప్ప అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫియా, ప్రతిభా, రంజిత్, మహేశ్వర్, నిహారిక పాల్గొన్నారు..

# ఖరీఫ్ రైతుల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐయుకేస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న



**తోవ్వ, ప్రతినిధి. జూన్ 21**
కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖరీఫ్ రైతుల సమస్యలు పరిష్కరించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రథమ మహాసభ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం సాగు రైతులకు పంట రుణాలు అందించాలని, ఎకరాకు ఆహార పంట 25000 వాణిజ్య పంటలకు 35000 బ్యాంకు రుణం అందించాలని ఆయన కోరారు. కిసాన్ ఫసల్ బీమా యోజన, పంటల ఇన్సూరెన్స్ పథకాలను ప్రభు త్వాలే ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో పోడు భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజన దళిత ఇతర పేదలకు పట్టాలు ఇవ్వాలని, వారిపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని ఆయన అన్నారు.. రైతు భరోసా 10 ఎకరాల రైతు వరకు ఇవ్వాలని, రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన కోరారు.

**జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**

అనంతరం 15 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్ఉపాధ్యక్షులు ఊడుగుల రాములు పల్లెల పాపారావు ప్రధాన కార్యదర్శి ఆవుల కట్టయ్యసహాయ కార్యదర్శులుగా ఈక బిక్షం, ఈరెల్లి కొమురయ్య కోశాధికారిగా జక్కుల యాకయ్యకార్యవర్గ సభ్యులుగా,ములుకూరి జగ్గన, బొమ్మగాని ఎల్లయ్య, గద్దల వెంకటయ్య, కురుసం రంగయ్య, కంగాల పాపయ్య, ముద్రపోయిన కొమ్మాలు, కావట్టి రమేష్,తుపాకుల వెంకన్న, లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం జిల్లా కార్యదర్శి ఆవుల కట్టయ్య రైతాంగ సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టగా చర్చించి ఆమోదించార. 1)నకిలీ విత్తనాలు ఎరువులు పురుగు మందులను అరికట్టాలి. 2)10 ఎకరాల వరకు రైతు భరోసాలు ప్రతి రైతుకు అందించాలి రెండు లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలి. 3) వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణను ఆపాలి. 4) పత్తి కొనుగోలులో రైతులకు నష్టం కలిగించే నూతన విధానాన్ని ఉపసంహరించాలి.

5) పోడు రైతులకు పట్టాలి ఇవ్వాలి రైతంగంపై పెట్టిన ఆక్రమణ కేసులు ఎత్తివేయాలి. 6) జులై 9న గ్రామీణ భారత్ బంద్ విజయవంతంకై విస్తృత ప్రచారాన్ని సాగించాలి. 7) 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ 5000 ఇవ్వాలి. 8) రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి ఇంకా తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ బరిలో నిలుస్తా

### గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తా - మాజీ ఉప సర్పంచ్ ఆకుల వెంకన్న

**తొవ్వ,నెల్లికుదురు, జూన్ 21**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో గెలిచి నిస్వార్థంగా గ్రామాభివృద్ధికి సేవ చేస్తానని నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఆకుల వెంకన్న ధీమా వ్యక్తం చేశారు. తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పదంలో ఎలా నడిపిస్తానో తెలియపరుస్తూ ఓ కరపత్రాన్ని అచ్చు వేయించి శనివారం శివాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన చేయించి దానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్ బీసీ జెనరల్ అయిన లేదా జెనరల్ అయిన కొంతమంది గ్రామస్థులు, అభిమానుల కోరిక మేరకు ప్రజలందరి ఆశీర్వాదంతో తాను స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ పోటీలో ఉంటానన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా సరే తనకు మద్దతునిస్తే తీసుకుంటా నాన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండు గ్రామ పంచాయతీకి వచ్చే ప్రతి రూపా యిని గ్రామ సభల్లో చూపుతు గ్రామస్థులందరి అభిప్రాయంతో ఏవార్డులో ఏపని చేయాలో అదే పనిని చేస్తూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి



చేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానన్నారు. అన్ని కలిసి వచ్చి పోటీలో ఉంటే ప్రజలందరూ పెద్ద మనస్సుతో ఆశీర్వధించి తనను గెలిపించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 21**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు శనివారం మండలం లోని రతిరం తండ లో మహబూబాబాద్ శాసనసభ్యులు డా, భూక్యా మురళి నాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుల పోసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను నిజమైన పేదవాడికి పార్టీల అతీతంగా అందించడం జరుగుతుందని అన్నారు గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికి ఇండ్లను ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యం తోటే సహకారం అవుతుందని గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇండ్లు గ్రామాల్లో తండాలలో ఉన్నాయని మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవాడి సొంతింటి కల సహకారం అవుతుందని అన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలను సొంత పార్టీ కార్యకర్తలకే పెట్టుకున్నారని అన్నారు. త్వరలోనే మహబూబాబాద్ అభివృద్ధి ప్రదాత డాక్టర్ భూక్యా మురళి నాయక్ ప్రస్తుతం 3500 ఇండ్లతో పాటు మరొక 1000 ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల కొరకు మంజూరు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. కావున రాబోయేటువంటి స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించి మరింత అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవితేజ మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ నాయక్ మోహన్ నాయక్, దేశి రామ్ దేవేందర్, వెంకన్న, రమేష్, చిన్న నెహ్రూ, వెంకన్న, గోపి, ఇందు రాజేందర్ బోజ్జా శంకర్ లక్ష్మ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జూన్ 21**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ పాఠశాలలో మరియు నాగారం గ్రామంలో గల జయశంకర్ సార్ విగ్రహాలకుఘనంగానివాళులర్పించారు. నంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడమే జీవిత లక్ష్యంగా పనిచేసే తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పని చేసి తెలంగాణ సాధించిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి దక్కుతుందని, అందుకే తెలంగాణకు నిజమైన తెలంగాణ జాతిపిత ఆయనే అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి,అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య,బత్తిని సహదేవ్ గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి,మల్లం వెంకటేశం, కదిరేని స్వామి,సీలోజు



శ్రీరాములు, బంధారపు లింగస్వామి,దంతూరి సత్తయ్య, ఎక్కలదేవి శ్రీనివాస్, కన్నె కంటి శ్రీనివాస్ చారి ,కొండూరు సత్తయ్య, దండ మల్లికార్జున్,ఎడవల్లి అనిల్ కుమార్, ఎదురు గట్ల పెద్ద యాదగిరి, రాములు,ఈతాప రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డ చదువుకు అండగా ఏజేఆర్ ఫౌండేషన్



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వప్రతినిధి : జూన్ 21**
వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన సూచి సునీత కుమార్తె ప్రవళిక విద్యకు శనివారం ఏజేఆర్ ఫౌండేషన్ ద్వారా పాఠ్యపుస్తకాలు, హాస్టల్ సామగ్రి (రూ. 5000 విలువైన) అందజేయడం జరిగింది. వీరిది నిరుపేద కుటుంబం కాగా.. ప్రవళిక తండ్రి మూడు సంవత్సరాల క్రితం మరణించారు. ఆమెకు ఒక చెల్లె, ఇద్దరు తమ్ముళ్లు కూడా ఉన్నారు. ప్రవళిక (ఆత్మకూరులోని కస్తూరిబా ప్రభుత్వ హాస్టల్లో) ఉంటూ 9వ తరగతి చదువుతుంది పేదరికంలో కూడా చదవాలనే ఆమె పట్టుదల, కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించిన కాంగ్రెస్ నాయకులు



**తోవ్వ ప్రతినిధి, జూన్ 21**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకతగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు పత్రాలను లబ్ధిదారులకు 27 వార్డ్ ఇన్చార్జి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిమ్మల శ్రీను ఆధ్వర్యంలో అందించారు ఈ కార్యక్రమం లో ఎస్టీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గూగులోతు వెంకట్ , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్ ,ఎడ్ల రమేష్, చెన్న సీతారాములు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, లబ్దిదారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బయ్యారం కేజీబివీలో అంతర్జాతీయ యోగ దినోత్సవం




**బయ్యారం,తోవ్వ,జూన్ 21.**
తెలంగాణ ప్రభుత్వం, డిపార్ట్మెంట్ అఫ్ ఆయుష్ ఆదేశానుసారం, ప్రభుత్వ యునాని వైద్యాశాల,(ఆయుష్మన్ ఆరోగ్య మందిర్)బయ్యారం, మహబూబాద్ జిల్లా వైద్యులు శంకర్ అద్వర్యంలో అంతర్జాతీయ యోగ డేను పురస్కరించుకొని బయ్యారం మండలం జగ్గ తండ లో గల కస్తూర్భా గాంధి బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేజీబీవీ ఎస్ఓ నీలిమా,యోగ టీచర్ పావని,నవీన్,ఫార్మసిస్ట్ అశోక్, ఎమ్ఎన్ఓ. మోహన్ కుమార్,మండల కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గోని విజయవంతంగా చేశారు.

## కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు




**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 21**
ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష,కార్యద ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున రామన్నపేట మండల కేంద్రం స్థానిక కాచం కృష్ణమూర్తి భవన్లో జరిగిన ప్రజానాట్యమండలి మండల మూడవ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి వారికి నెలకు 5000/- రూపాయల పెన్షన్ మరియు ఇళ్ల స్థలాలను ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కోలాటం మరియు డప్పు, జానపద కళాకారుల అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వృద్ధ కళాకారులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రతి మండల కేంద్రంలో కళాకారుల భవనాలను ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో కళాకారుల ఆట-పాట చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు కందుల హనుమంతు, అధ్యక్ష, కార్యదర్శులు మేడి పృథ్వి, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్, బర్రె మధు, శివగళ్ల సంపత్, మద్దూరు సాయికుమార్, వల్లమళ్ల నరేష్, జంపాల ఉమాపతి, వడ్లకొండ రమేష్, తొలుపునూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపు




**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జూన్ 21**

మోడీ ఆర్థిక విధానాలవల్ల, వారి పాలనలో వ్యవసాయ కార్మికులు, పేదలు, కవులు రైతులు 60 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి రక్షణ లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ఆరోపించారు. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి కార్పొరేట్ శక్తులకు మాత్రం పెద్ద ఎత్తున సబ్సిడీలు ప్రకటించారని విమర్శించారు. ఈ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు కార్మికులు రైతాంగము సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా మహేందర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " వ్యవసాయ కార్మికులు, ఉపాధి - పాలకుల వైఖరి " పై నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే యోగ ఒకటే కాదని ప్రజలందరికీ తినడానికి పోషక హారము ఉండాలని, ప్రభుత్వం పౌష్టికమైన హారము అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పేదలకు పనిచేసి బతకడానికి పని దొరకడం లేదని సరైన హారం లేదని దీనితో అనేక మంది పేదలు అనారోగ్యాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 380 కోట్ల పని దినాలు ఉంటే ఈ సంవత్సరం 280 కోట్ల పరిధినాలకు కుదించారని అన్నారు. ఉపాధి హామీ ఎత్తివేతకు మోడీ చేస్తున్న కుట్రలను వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు దేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోతుందని నిత్యవసర వస్తువుల వినియోగంలో 100 దేశాల కన్నా మన దేశం వెనుకబడి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త కొత్త విధానాలతో మచ్చిక చేసుకుని భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మతం పేరుతో జనం మోడీ ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండాలని చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగానికి, ప్రజాస్వా మ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు సంఘటితంగా ఐక్యంగా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని వెంకట్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల ఎకరాల మిగులు భూములు ఉన్నాయని ఆ భూములన్నింటినీ భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి ఉంటే ఆత్మగౌరవం ఉంటుందని, పేదరికం పోతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందుతాయి, బ్యాంకు రుణాలు కూడా వస్తాయని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేసి పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని, సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా, ఇంక ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి పమండల కార్యదర్శి కల్కూరి రామచంద్రం ,ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రాధారపు మల్లేశం,సిలివేరు ఎల్లయ్య, బొజ్జ బాలయ్య, గాడి శ్రీను, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కొండపురం యాదగిరి,బోయ యాదయ్య,మానే సాలయ్య, చింతకాయల నర్సింహ, పద్మ ,అంజయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మైసోల్ల నరేందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండే కిష్టయ్య, కొండూరు సత్తయ్య, కల్కూరి ముత్యాలు, ఏటెల్లి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సు సర్వీస్‌లను ప్రారంభించిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

**తొవ్వ, ప్రతినిధి నర్సంపేట, జూన్ 21:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ప్రయాణికుల సౌకర్యం కొరకు కేసముద్రం, నెల్లికుదురు –తొర్రూర్, దబ్బీర్ పేట గ్రామాలకు పల్లెవెలుగు సర్వీస్ లు మరియు నర్సంపేట నుండి హన్మకొండకి ఉదయం 05.45,మరియు 7.00గంటలకుమొదటి ట్రిప్పు నుండి ప్రతీ గంట పదిహేను నిమిషాలకు ఒక డీలక్స్ బస్సు సర్వీస్ ను నడుపనున్నట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు తెలిపారు. ఇట్టి సదావకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**వివరాలు.**

నర్సంపేట బస్టాండ్ నుండి ఉదయం 6.45,సాయంత్రం 4.00గంటలకు ఎల్లాయిగూడెం, గుండెంగ, నాగారం నుండి కేసముద్రం వరకు, ఉదయం 07.30,12.15,సాయంత్రం 04.15కి నర్సంపేట నుండి ఇనుగుర్తి, నెల్లికుదురు నుండి తొర్రూర్ కి, నర్సంపేట నుండిఉదయం 7.15సాయంత్రం 05.15కి అశోక్ నగర్, దబ్బీర్ పేట గ్రామాలకు పల్లె వెలుగుసర్వీస్.మనర్సంపేట నుండి హన్మకొండకి ఉదయం 5.45,7.00గంటల నుండి డీలక్స్ సర్వీస్ ప్రతీ గంట పదిహేను నిమిషాలకు నడుపబడును. అని ఆమె తెలిపారు.

# అనాజిపురంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**యాదాద్రి జిల్లా:భువనగిరి: తొవ్వ ప్రతినిధి: జూన్ 21**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారంఅంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ కొండూరు సత్తయ్య హాజరై పకృతిలో సూర్య నమస్కారాలు ఎలా చేయాలో వివరించారు. సూర్యునికి నమస్కారం చేయడం మన ఆరోగ్యానికి మేలు చేసిందని తెలిపారు. ప్రాణాయామం గురించి వివరిస్తూ ప్రకృతి ఆరోగ్యంగా ఉంటే మన శ్వాస కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. యోగా చేసిన తర్వాత ఒక పర్యావరణ కి పనికి వచ్చే పని చేయాలని అన్నారు. మొక్కకు నీళ్లు పోయాలి, తరగతి క్లీన్ చేయాలి, చెత్త కాగితాలు ఎత్తుతాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలి

**తొవ్వ,కేసముద్రం, జూన్ 21:**




మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి పాలన గాడి తప్పిందన్నారు. ఫుల్ టైం కమిషనర్ లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. విలీన గ్రామాలలో వీధిలైట్లు వెలగక పోవడంతో బయటకు రావాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అంతేకాకుండా దోమలు రాత్రి వేళల్లో స్వైరా విహారం చేయడం వలన కంటిమీద కునుకు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా విష జ్వరాల బారిన పడకుండా తక్షణమే ఫాగింగ్ చేపట్టాలని, సైడ్ కాల్వల్లో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శాఖ మహాసభలు జూన్ 21 నుండి 29 వరకు జరుగుతాయని, జూన్ 30న మున్సిపాలిటీ కేంద్రంలో మండల మహాసభ జరుగుతుందని,ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, ఎస్కే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ



**యాదాద్రి జిల్లా: రామన్నపేట :తోవ్వ ప్రతినిధి: జూన్ 21**

ఈనెల 26వ తేదీన మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ తెలిపారు.ఈ మహాసభలు సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు చేయడానికి దోహద పడతాయని అన్నారు. కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, రెబ్బసు రాములు, ఊట్కూరి. భగవంత, శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమళ్ళ ముత్తయ్య, శ్రీరామోజు నర్సింహ్మ చారి ఊట్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సం



**తొవ్వ, నరసింహులపేట జూన్ 21**

మండల కేంద్రంలోని హైస్కూల్ లో వివిధ ప్రభుత్వ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి రామ్మోహన్ రావు స్వయంగా ఆసనాలు వేస్తూ విద్యార్థులతో వేయించారు. యోగా చేయడం ద్వారా మంచి వ్యక్తిత్వం అలవాటుతో పాటు మంచి ఆరోగ్యముతో వుంటూ ఆయుష్షు కూడా పెరుగు తుందని , ప్రతి విద్యార్థి యోగా చేయడంతో పాటు తమ తల్లిదండ్రులతో కూడా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 7 వేలే ఇస్తావా ఇంకొక వెయ్యి రూపాయలు ఇవ్వు

## లంచం తీసుకుంటుండగా వీడియో రికార్డ్ చేసిన రైతు

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 21:**



రైతు వద్ద లంచం అడిగి 7000 రూపాయలు తీసుకొని ఇంకో వేయి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అండగా రైతు చేతిలో బుక్ అయ్యారు ఓ అవినీతి తహశీల్దార్, ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన రైతు పాస్ బుక్ లో భూ పట్టా పేరు మార్చడానికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా, లంచం డిమాండ్ చేసిన ఎమ్మార్వో రాజారావు పై రైతు వీడియో రికార్డ్ చేశారు ఇది గమనించని అధికారి ఇంకా 1000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు ఫోటోలకు ఫోజు లు ఇచ్చినట్టు ఎమ్మార్వో తీరుతో మండలం అంత వైరల్ గా మారింది

# గ్రామాల మౌలిక వసతులే ప్రధాన లక్ష్యం

**- కొడకండ్ల మండలంలో 12 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు**

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**




**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 21:**
గ్రామాల మౌలిక వసతులే ప్రధాన లక్ష్యం అని ప్రతి గ్రామాని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుని వెళుతామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు , శనివారం కొడకండ్ల మండలంలో ఏడునుతాల, నర్సింగపురం, రేగుల, రంగపురం, కొడకండ్ల, పాకాల, రామవరం, చేరుముందు తండా, మొండ్రై గ్రామాల్లో, ?6.16 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా రూ.4.64 కోట్లు వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన. సీఆర్ ఆర్ నిధుల ద్వారా రూ.1.40 కోట్లు వ్యయంతో గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్‌లకు శంకుస్థాపన. చేరుముందు తండాలో పూర్తి అయిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కొడకండ్ల గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిధులనిధులతో నిర్మించిన రూ.1.50 కోట్ల విలువైన సీసీ రోడ్లు డ్రెయిన్ పనులను ప్రారంభించారు. 30 మంది లబ్దిదారులకు ?12,55,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించాం. ప్రతి గ్రామానికీ రోడ్డు, డ్రెయిన్, పంచాయతీ భవనాలు వంటి సదుపాయాలు తప్పనిసరి. ఈ దిశగా మా ప్రభుత్వం పని చేస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి అహర్నిశలు కొనసాగుతుంది. పాలకుర్తి నియోజకవర్గాన్ని తెలంగాణలో ఆదర్శంగా తీర్చిదిద్దే కృషి చేస్తున్నాం, అని వారు స్పష్టం చేశారు..ఈ కార్యక్రమాల్లో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే గారికి అభివృద్ధి పనులపై కృతజ్ఞతలు తెలియజేశారు.ఇది కొడకండ్ల మండల అభివృద్ధిలో మరో బలమైన అడుగుగా నిలిచింది..

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**బయ్యారం,తోవ్వ,జూన్ 21.**
పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,శనివారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో 3 కోట్ల 25 లక్షలతో బాయ్స్ హాస్టల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు, గతం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లతో పాటు వెయ్యి కలిపి 4500 ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,అనంతరం విడతల వారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం రైతు రుణమాఫీ రైతు బీమా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు,ఆరు గ్యారెంటీ ల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.బయ్యారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు బరిగెల ఉపేంద్ర భర్త ఉపేందర్ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి వారికి నూతన వస్త్రలను అందజేశారు.మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె వీరబ్రహ్మాచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,హరిప్రసాద్,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, రాజయ్య,భూక్యా ప్రవీణ్ నాయక్,అన్ని విభాగాల జిల్లా అధికారులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మనిషి అస్థికలు కనుగొన్న రురల్ పోలీసులు

**దర్యాప్తు చేసి పూర్తివివరాలు తెలుపుతామన్న ఎస్సై**



**తొవ్వ ప్రతినిధి ,జూన్ 21:**
శనిగాపురం గ్రామము శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా మనిషి అస్థికలు పుర్రె ,బట్టలు కనుగొన్నట్టు రురల్ ఎస్సై దీపికా రెడ్డి వివరించారు సంఘటన స్థలం వద్ద బ్లూ కోర్ట్ సిబ్బంది బీ హుస్సేన్ వి. రాందాస్ లు శ నిగాపురం గ్రామము శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా పశువులను మేపే ఒక వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు శనిపురం గ్రామ శివారులోని తాళ్ల పూస పెల్లి రోడ్డు దగ్గర్లో గల గుట్టల చెట్ల పొదలలో మనిషి యొక్క పుర్రె ఎముకలు వాటికి ఆనుకొని ఆరెంజ్ , గోదుమ రంగు గల చీర , స్కై బ్లూ రంగు గల జాకెట్ మరియు దాని పక్కనే లైట్ గోధుమరంగు గల శారీ పెట్టికోట్ పడి ఉన్నాయని అక్కడికి వెళ్లి చూసి అట్టి సమాచారాన్ని ఇవ్వగా కేసు నమోదు చేసి అట్టి నేర స్థలాన్ని పరిశీలించి ఇద్దరు సాక్షుల సమక్షంలో అక్కడ ఉన్నటువంటి మనిషి పుర్రె మరియు ఎముకలు అదేవిధంగా బట్టలను సీజ్ చేసి విచారణ చేపట్టడం జరిగింది. బ్లూ కోర్ట్ పిసి బాణోత్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు Cr No 137/2025 U/S 194 BNSS కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనదని తెలిపారు .

# విద్యుత్ షాక్‌తో గోవు మృతి



**తొవ్వ, కేసముద్రం, జూన్ 21:**
మండలం లోని పెనుగొండ గ్రామంలో వ్యవసాయ దారుడు ముదిగిరి బీరయ్యకి చెందిన గోవు విద్యుత్ షాక్ కొట్టి మృతి చెందింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం శనివారం మధ్యాహ్నం సమయంలో నీళ్లు తాగేందుకు అని వెళ్లిన గోవుకి సమీపంలోని విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడింది. దీంతో గోవు యజమాని ముదిగిరి బీరయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సాగుకు ఉన్నటువంటి గోవు మృతి చెందడం తనని తీవ్ర వేదనని కలిగించింది అన్నారు. వ్యవసాయానికి ఆధారంగా ఉన్న ఆవు మృతి చెందడంతో సాగు చేయడం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసాడు. ప్రభుత్వం అధికారులు స్పందించి తనని ఆదుకోవాలని రాష్ట్రం ప్రభుత్వానికి కోరారు.

# ప్రతి పల్లె అభివృద్ధే లక్ష్యం ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి

**జనగామ (కొడకండ్ల) జూన్ 21** : ప్రతి పల్లె అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం కొడకండ్ల మండలంలో 6.16 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని ఏడునూతుల, నర్సింగపురం, రేగుల, రంగపురం, కొడకండ్ల, పాకాల, రామవరం, చేరువుముందు తండా, మొండ్రాయి గ్రామాల్లో, మౌలిక వసతుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధుల ద్వారా రూ.4.64 కోట్లు వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన. సిఆర్‌ఆర్ నిధుల ద్వారా రూ.1.40 కోట్లు వ్యయంతో కొన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్‌లకు శంకుస్థాపన చేశారు. చెరువుముందు తండాలో పూర్తి అయిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కొడకండ్ల గ్రామంలో ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో నిర్మించిన రూ.1.50 కోట్ల విలువైన సీసీ రోడ్లు, డ్రెయిన్ పనులను ప్రారంభించారు. 30 మంది లబ్దిదారులకు రూ 12,55,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి అహర్నిశలు కొనసాగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని తెలంగాణలో ఆదర్శంగా తీర్చిదిద్దే కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నారబోయిన రాజు

**స్టేషన్ ఘనపూర్, జూన్ 21 : -**
బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడి గా స్టేషన్ ఘన్పూర్ మండలంలోని తాటికొండ గ్రామా నికి చెందిన బిఎస్పీ మండల అధ్యక్షుడు నారబోయిన రాజు ముదిరాజ్ ను ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ తెలిపారు. శనివారం జనగాం జిల్లా కేంద్రంలోని జరిగినటువంటి బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ హాజరై పార్టీని బలోపేతం చేసే విధంగా పలు అంశాల పైన చర్చించారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా తాటికొండ గ్రామానికి చెందిన నారాబోయిన రాజు ముదిరాజుని నియమిం చారు. ఈ సందర్భంగా నారబోయిన రాజు ముదిరాజ్ మాట్లాడుతూ తనను నమ్మి ఉపాధ్యక్షుడిగా బాధ్యత లు అప్పజెప్పినందుకు పార్టీకి కట్టుబడి ఉండి బహుజ న కులాలను ఏకంచేస్తూ పార్టీని బలోపేతంచేసేందుకు శాయశక్తుల శ్రమిస్తానని తెలిపారు. బహుజనలంతా ఏకమయ్యి రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో బహుజ న సమాజ్ పార్టీ విజయం దిశగా ముందుకు వెళ్లే విధం గా కృషి చేస్తానని తెలిపారు తనను నమ్మి పార్టీ బాధ్య తలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ కి, జిల్లా అధ్యక్షులు పడిపడగ చంద్రశేఖర్ కి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగులో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

**- హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, బిజెపి ములుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

**ములుగు జిల్లా ప్రతినిధి**
ములుగు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోనీస్ స్కూల్లో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా శాఖ,హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ శిక్షకురాలు ఒద్నాల మాధవి హాజరై ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి యోగ సాధన ద్యానం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యోగ ధ్యానం ప్రతి ఒక్కరికి నిత్య జీవితంలో అవసరమని, ప్రతిరోజు ఉదయం వేళలో కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని,యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు రావని, ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.యోగ చేయడం వలన వారి ఆయుష్షు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు.యోగ మనిషి శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు శాంతిని, ఆధ్యాత్మికంగా ఎదుగుదలకు మార్గదర్శకం. భారతీయ సంస్కృతిలో యోగాకు ఉన్న ప్రాధాన్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకరావడానికి కృషి చేశాడని అన్నారు.ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు సంబంధించిన శిక్షకులు ఒద్నాల శ్రీనివాస్, పడమటింటి నగేష్, అభ్యాసకులు మాకుల సంతోష్,కృష్ణ,సంగ రంజిత్, కుమార్,యోగా డే జిల్లా కన్వీనర్ గాదం కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి,ఎస్టీ నాగరాజు,, పెద్ద ఎత్తున పాల్గొని యోగా ఆసనాలు ప్రదర్శించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146